ప్రజాశక్తి

ఆదివారం 18 డిసెంబర్ 2022

5

శ్రీ సత్యసాయి

ప్రీ పీహెచ్‌డీ పరీక్ష కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రీ పీహెచ్‌డీ పరీక్షల కేంద్రాన్ని వైస్‌ఛాన్సలర్ జి.రంగ జనార్ధన శనివారం తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణపై అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ అధికారులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగం డైరెక్టర్ ఇ.కేశవ రెడ్డి, బి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న విసి రంగజనార్ధన

వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు: కలెక్టర్

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు కింద జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని కలెక్టర్ బసంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం వద్దనున్న జగనన్న హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రూఫ్ లెవెల్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు వచ్చేవారంలోగా పూర్తి చేయాలన్నారు. ఆర్సీ స్థాయిలో కొనసాగుతున్న నిర్మాణాలు వచ్చే బుధవారం నాటికి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు. లేఅవుట్‌లో వెంటనే విద్యుత్ సౌకర్యం పనులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పూర్తయిన ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, ఈఈ చంద్రశేఖర్, డిఈ శంకర్ లాల్, ఏఈ హరినాయక్, హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి స్పందన

రాజ్యాంగ స్ఫూర్తిని చాటుదాం

జూనియర్ సివిల్ జడ్జి స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనదని, దాని స్ఫూర్తిని చాటి చెప్పాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి స్పందన సూచించారు. మైనార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక అజీజియా ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాండురంగ నాయకులు అధ్యక్షతన విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి స్పందన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భారత రచించిన రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు లభించాయన్నారు. విద్యార్థులు ఈ విషయాలను గుర్తెరిగి ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. దీంతో పాటు చట్టాలపైనా అవగాహన పెంచుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకుంటే రాజ్యాంగంలో ఉన్న విషయాలు అర్థం చేసుకోవాడానికి సాధ్యం అవుతుందన్నారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీపీ ఇందాద్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు సిద్ధు, నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది శారద పాల్గొన్నారు.

'అధికారం'లో అసమ్మతి



- వైసిపిలో కుదరని సమన్వయం
- రాయలసీమ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి ఎదుటే నిరసనలు
- నచ్చజెప్పినా వారొద్దంటున్న నేతలు
- ఉమ్మడి జిల్లాలో బయటపడుతున్న విభేదాలు

అధికార వైసిపిలో అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. నియోజకవర్గ సమన్వయ సమావేశాల్లో బాహాటంగానే అసంతృప్తిని నేతలు, క్యాకర్తలు వెల్లగక్కుతున్నాయి. వీటిని సమన్వయం చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశాల్లోనూ సమన్వయం కుదిర్చే యత్నాలు ఫలించడం లేదు. ఈ నేతలొద్దంటూ బాహాటంగానే రాయలసీమ సమన్వకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదుటే తెగేసి చెబుతున్నారు. పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులకు టికెట్లు వద్దంటే వద్దని నినాదాలు చేస్తున్నారు. గత పదిహేను రోజులుగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వైసిపి నియోజకవర్గ సమన్వ సమావేశాల్లో ఆ పార్టీలో నెలకొన్న అసమ్మతిని బట్టబయలు చేస్తోంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి నియోజకవర్గ సమన్వయ సమీక్షా సమావేశాల పేరుతో ఈ నెల ప్రారంభం నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ స్థాయిలో సమావేశాలను నిర్వహించలేదు. సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే పనిలో భాగంగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించే పనిని రాయలసీమ పార్టీ సమన్వయకర్తగానున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేపట్టారు. ఇందలో ఎక్కడైనా నాయకుల మధ్య సమన్వయ సమస్యలు వెలుగులోకి వస్తే వాటిని సరిచేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఇప్పటికే అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం పూర్తి సమీక్షలు పూర్తయ్యాయి. ప్రస్తుతం హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సమావేశాలు జరుగుతున్నాయి. అనంతపురం పార్లమెంటు పరిధిలో ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల్లో అధికంగానే అసంతృప్తిలు వెల్లడయ్యాయి. అయితే వాటిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొంత వరకు సర్ధిజెప్పే ప్రయత్నాలు చేసి సఫలీకృతమయ్యారు. హిందూపురం పార్టీమెంట్ పరిధిలో చూసినప్పుడు మడకశిర, పెనుకొండ, హిందూపురం నియోజకవర్గాల్లో అసమ్మతి సెగ తారా స్థాయికే చేరాయని చెప్పవచ్చు. మడకశిరలో సర్ధిజెప్పేందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రయత్నించినా అసమ్మతి నాయకులు, కార్యకర్తలు వినలేదు. ఎమ్మెల్యే తిప్పేస్వామికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇటువంటి నాయకుడు తమకొద్దంటూ నిరసనలు తెలిపరు. తాజాగా శనివారం నాడు పెనుకొండ నియోజకవర్గ సమన్వయ సమావేశంలోనూ ఇదే తరహా నిరసన కన్పించింది. 'జగనన్న ముద్దు...శంకరనారాయణ వద్దు' అంటూ అసమ్మతి నేదలు పెద్దిరెడ్డి ఎదుట నినాదాలు చేశారు. మరోవైపు శంకరనారాయణ మద్దతుదారులు ఆయనకు అనుకూలంగా నినాదాలు చేయడంతో పెనుకొండలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమయంలో కొందరు అసమ్మతి నేతలు చెప్పులు చూపించడంతో ఇది మరింత ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. పోలీసులు మంత్రి పెద్దిరెడ్డిని మరో మార్గంలో సమావేశ ప్రాంతానికి పంపించారు. ఇలా వైసిపి నేతలు, కార్యకర్తల మధ్య విభేదాలు రచ్చకెక్కు తుండటంతో ఇద్దరి మధ్య సమన్వయ కుదర్చడం పెద్ద సవాల్‌గానే మారింది. ఒకవైపు శంకరనారాయణ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగానూ ఉన్నారు. ఆయన నియోజకవర్గంలోనే సొంత పార్టీ నుంచే అసంతృప్తులు ఈ రకంగా వ్యక్తమవుతుంటే... ఇతర ప్రాంతాల్లోనున్న సమస్యలను ఏ రకంగా సమన్వయం చేయగలరన్నది ఇప్పుడు పార్టీ వర్గాల్లో సాగుతున్న చర్చ. కొన్ని చోట్ల బాహాటంగా అసంతృప్తులు బయటకు వస్తుండగా, మరికొన్ని చోట్ల తాత్కాలికంగా మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీలో అసంతృప్త జ్వాలలు రాబోయే ఎన్నికల నాటికి ఏ రకంగా మలుపులు తిరుగుతాయన్నది వేచి చూడాల్సి ఉంది.

పెనుకొండలో మంత్రి పెద్దిరెడ్డి ఎదుట నినాదాలు చేస్తున్న అసమ్మతి నేతలు

మడకశిరలో వైసిపి అసమ్మతి నేతల నిరసన

పెనుకొండ వైసిపిలో అసమ్మతి జ్వాల

ఎమ్మెల్యే శంకరనారాయణ వద్దంటూ మంత్రి పెద్దిరెడ్డి ఎదుట నినాదాలు

పెనుకొండ : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో అధికార వైసిపిలో అసమ్మతి జ్వాల బహిర్గతం అయ్యింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సాక్షిగా అసమ్మతి నేతలు పెనుకొండ ఎమ్మెల్యే, సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షుడు శంకరనారాయణ తమకొద్దంటూ నినాదాలు చేశారు. 'ఈ ఎమ్మెల్యే మాకొద్దు.. మళ్లీ టికెట్టు ఇవ్వొద్దు' అంటూ నినాదాలు చేశారు. వైసిపి రాయలసీమ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ సమీక్షా సమావేశాన్ని పెనుకొండ పట్టణంలోని మార్కెట్‌యార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. మంత్రి పెద్దిరెడ్డి సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు వస్తుండగా పెనుకొండ పట్టణ సమీపంలోని వై.జంక్షన్ వద్ద వైసిపి అసమ్మతి వర్గం నాయకులు సుధాకర్ రెడ్డి, గంపల రమణారెడ్డి, బ్రహ్మసముద్రం శ్రీనివాసులు, చాలకూరు అశ్వర్థమ్మ, నాగభూషణ్ రెడ్డి, అక్కులప్ప, బాలాజీ, నారాయణ రెడ్డి, నరేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, సంజీవ రెడ్డి, దిలీప్ రెడ్డితోపాటు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే శంకర నారాయణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'ఎమ్మెల్యే డౌన్ డౌన్.. శంకరనారాయణ వద్దు, జగన్ ముద్దు' అంటూ నినాదాలు చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే అనుచరులు అక్కడికి చేరుకుని 'శంకరనారాయణ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఒక్కసారిగా రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఈ సమయంలో మంత్రి పెద్దిరెడ్డి కాన్వాయ్ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా అసమ్మతి నేతలు అడ్డుకున్నారు. ముందుకు వెళ్లేందుకు వీల్లేకపోవడంతో మంత్రి స్వయంగా కారు దిగి అసమ్మతి నేతలతో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే శంకర్ నారాయణ మూడున్నర సంవత్సరాల్లో ఆయన సోదరులతో కలిసి చేసిన అవినీతిని, నాయకులపై పెట్టిన కేసుల వివరాలను గోరంట్ల సీనియర్ నాయకులు గంపల రమణారెడ్డి, బ్రహ్మసముద్రం శ్రీనివాసులు, సంజీవరెడ్డి, దిలీప్ రెడ్డిలు మంత్రికి వివరించారు. ఇలా మాట్లాడుతుండనే కొందరు కార్యకర్తలు మంత్రి మీదకు వచ్చే ప్రయత్నం చేయడంతో ఆయన వారిని పక్కకు తోసేశారు. కాగ అసమ్మతి వర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యేకు చెప్పులు చూపించారు. ఈ నిరసనల మధ్యనే మంత్రి వారిని దాటుకుని వెళ్లి మార్కెట్‌యార్డులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. విబేధాలు వీడి వైసిపి గెలుపునకు కృషి చేయాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు.

భూమిలేని వారికి భూములివ్వాలి

మంత్రికి వ్యకాసం నాయకుల వినతి

ప్రజాశక్తి-పెనుకొండ

జిల్లాలో భూములు లేని నిరుపేదలకు భూములు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ కోరారు. ఈమేరకు శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాల పేరుతో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కల్పిస్తోందన్నారు. స్వామినాథన్ భూ కమిటీ సిఫారసుల మేరకు భూపంపిణీ చేపట్టాలన్నారు. తద్వారా పేదలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. అదేవిధంగా వలసలు, కరువు జిల్లాగా పేరుగాంచిన శ్రీసత్యసాయి జిల్లాలో ఇప్పటికీ కొంతమేర వలసలు కొనసాగుతున్నాయన్నారు. కావున ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, పెరిగిన ధరలకు అనుగుణంగా కేరళ రాష్ట్రం తరహాలో రోజు కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాలస్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, భూమిలేని నిరుపేదలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎఆర్ డీఎస్పీగా విజయకుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా ఎఆర్ డీఎస్పీగా జెడ్.విజయ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా కృష్ణా జిల్లాలో ఎఆర్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్ ఇక్కడికి బదిలీ చేయడంతో స్థానిక ఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు అడ్మిన్ ఆర్ఐ టైటస్ ఎస్టీఆర్ నారాయణ, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం అదనపు ఎస్పీ కేవీ రామకృష్ణప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

అదనపు ఎస్పీ రామకృష్ణప్రసాద్‌కు బొకే అందజేస్తున్న ఎఆర్ డీఎస్పీ జెడ్.విజయ్‌కుమార్

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త కావాలి : మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ

ప్రజాశక్తి-హిందూపురం

ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పట్ల విజ్ఞానాన్ని పెంపొందించుకుని శాస్త్రవేత్తగా తయారై దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డిఎన్.ఇంద్రజ పిలుపునిచ్చారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని చిన్మయ విద్యాలయలో విద్యార్థుల తయారు చేసిన నమూనాల ప్రదర్శనను ఛైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకించారు. ఇందులో వాతావరణ కాలుష్య నివారణ, ప్లాస్టిక్ నిషేధం తదితర నమూనాలను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఇంద్రజ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాలపై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి నూతన ఆలోచనలు వినూత్న ఆవిష్కరణలతో ముందుకు సాగితే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అంతేగాకుండా విద్యార్థులు చిన్నతనం నుంచే ఆలోచనలకు పదును పెట్టడం ద్వారా ఎన్నో కొత్త విషయాలను వెలుగులోకి తీసుకురావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జయప్ప, గిరీష్, మల్లికార్జున, విద్యాలయ ఆచార్యులు శ్రీవత్స చైతన్య, విద్యాలయ కరస్పాండెంట్ డి.ఎల్ .భీమరాజు, రఘునందన్ గుప్తా, విద్యాలయ ప్రిన్సిపల్ వీర శేషయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న సిఐ ఇస్మాయిల్

న్యాయం కోసం యువతి ఆందోళన

అండగా నిలచిన కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

ఓ యువకుడు తనను నమ్మించి మోసం చేశాడని, న్యాయం చేయాలని ఓ యువతి శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సుమారు ఐదు గంటల పాటు ఆందోళన చేసింది. యువతికి కెవిపిఎస్ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ హిందూపురం రూరల్ మండలం కిరికెర గ్రామంలో నివాసం ఉంటున్న తనకు కర్నూల్ జిల్లా పెద్దవడుగురు, లక్ష్మీపేటలో నివాసం ఉంటున్న వెంకన్న కుమారుడు గణేష్‌తో గుత్తిలో పరిచయం ఏర్పందన్నారు. పరిచయం కాస్త ప్రేమగా మారి మూడేళ్లపాటు ఇద్దరం కలిసి మెలసి తిరిగామన్నారు. అయితే ఇప్పుడు వివాహం చేసుకోమని అడిగితే దళిత కుటుంబానికి చెందిన మహిళను కావడంతో పెళ్లికి నిరాకరిస్తున్నాడన్నారు. తనకు న్యాయం చేయాలని రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు న్యాయం చేయకపోవడంతో ఆందోళన చేస్తున్నట్లు వాపోయింది. విషయం తెలిసిన వెంటనే వన్ టౌన్ సిఐ ఇస్మాయిల్ ఘటనా స్థలానికి చేరుకుని న్యాయం చేస్తామని, ఆందోళన విరమించాలని కోరారు. ఇద్దరికీ ఇష్టం ఉండి ముందుకొస్తే అందరి సమక్షంలో చట్ట ప్రకారం వివాహం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇందుకు నిరాకరించిన యువతి ఆందోళన కొనసాగించింది. చివరకు ప్రియుడు గణేష్‌తో మాట్లాడి తన తల్లిదండ్రులను ఒప్పించి వివాహం చేస్తామని, వారం రోజులు గడువు ఇవ్వాలని కోరడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో యువతి తల్లితోపాటు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య, సెక్రటరీ రమణ, సహాయ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు విఆర్.రాము, జ్యోతమ్మ, మండల కార్యదర్శి మధు, నరసింహప్ప, మోతుపల్లి అంజనప్ప, నరసింహప్ప, బీచుపల్లి అంజనమ్మ, అంజనప్ప, మహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రశాంతిగ్రామ్‌లో శనివారం పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహారంపై జిల్లావైద్య, ఆరోగ్య శాఖాధికారి ఎస్‌వి.కృష్ణారెడ్డి, జిల్లా మలేరియా అధికారి కుళ్లాయప్పనాయక్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలన్నారు. వ్యక్తిగత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. పరిశుభ్రత పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు.పోషక ఆహారం తీసుకొని ఆరోగ్య వంతమైనా జీవనం గడపాలన్నారు. అనంతరం అంగనవాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్యం, టీకాలు, పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగరాజునాయక్, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మీనాయక్, ఎస్‌యుఓ.రమణయ్య, అధికారి వెంకటరమణ, ఆరోగ్య శానిటేషన్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, అజీజ్ ఖాన్, ఆశా కార్యకర్త అనీత, గులాబ్‌జాన్, సరోజాబాయి, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ మంత్రి పరిటాల సునీత

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి పరిటాల సునీత డిమాండ్ చేశారు. పరిటాల సునీత చేపట్టిన రైతుకోసం తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ముష్టికోవెల నుంచి సుబ్బరాయునిపల్లి, న్యామద్దల గ్రామాల మీదుగా మండల కేంద్రానికి పాదయాత్ర చేపట్టారు. ముందుగా పరిటాల సునీత ముష్టికోవెలకు చేరుకోగానే మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలను పరిశీలించి రైతులతో ముఖాముఖీ మాట్లాడారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు సబ్సిడీ పరికరాలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి, నెట్టెం వెంకటేశులు, మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షుడు దండు ఓబులేసు, రంగయ్య, మాజీ ఎంపిపి అంకె అమరేంద్ర, మాజీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, బెస్త నాగార్జున, ఎస్‌జె.శంకర్, వడ్డే దుర్గ, గేట్ నాగరాజు, ఆంజనేయులు, కాన శివారెడ్డి, గురుప్రసాద్, మేడాపురం వెంకీ, కోళ్ల సూరి, శంకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

ఇంధన పొదుపు పాటించాలి : కలెక్టర్

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ బసంత్‌కుమార్, అధికారులు

పుట్టపర్తి అర్బన్ : ప్రతి ఒక్కరూ పొదుపుగా విద్యుత్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ బసంత్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని ఎనుములపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి విద్యుత్ కార్యాలయం వరకు అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంధన పొదుపుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇళ్లలో అనవసరంగా బల్బులు ఫ్యాను వినియోగించరాదన్నారు. ఏసీలు తక్కువగా ఉపయోగించాలని కిటికీలు తెరుచుకుని సహజసిద్ధమైన గారిని పీల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇఇ మోహన్, ఎఇ కోమలి, డిఇ శర్వాణన్, విద్యుత్ శాఖ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి వైసిపిలో ముసలం వీడేనా..

నేడు నియోజకవర్గ స్థాయి సమీక్ష
హాజరుకానున్న మంత్రి పెద్దిరెడ్డి
ఎమ్మెల్యేపై ఫిర్యాదుకు సిద్ధమవుతున్న వ్యతిరేకవర్గం

ప్రజాశక్తి-కదిరిటౌన్

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాకపోతోనైనా కదిరి నియోజకవర్గ వైసిపిలో ముసలం వీడేనా అని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. నేడు కదిరిలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరుకానున్నారు. ఈసమీక్షలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డిపై వైసిపి అసమ్మతి నాయకులు పెద్దిరెడ్డికి ఫిర్యాదు చేసేందుకు సమాయాత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలోని అసమ్మతి నేతలు ఇప్పటికే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే తీరు పార్టీకి నష్టం కలిగిస్తోందనే భావనతో వైసిపి నాయకుడు పూల శ్రీనివాసరెడ్డి స్వయంగా సిఎం జగన్ చేపడుతున్న సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల్లోకి వెళ్లి వివరిస్తున్నారు. అయితే పూల పనితీరును ఎమ్మెల్యే వర్గం తప్పు పడుతోంది. ఎన్నికల్లో పనిచేసిన నాయకులను ఎమ్మెల్యే పక్కన పెట్టి సొంత స్వలాభం, కుటుంబ సభ్యులకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని అసమ్మతి వర్గం ఆరోపిసోంది. ఫలితంగా నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని అంటున్నారు. ఎమ్మెల్యే వంటెత్తు పొగడతోనే నియోజకవర్గంలో వైసిపి పరువు పోవడమేగాక భవిష్యత్తులో పార్టీ నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధికి వచ్చే ఎన్నికల్లో టికెట్టు రాదనే అభద్రతాభావంతోనే పార్టీని పటిష్టపరిస్తే తనకొచ్చే లాభమేంటని భావించి వ్యక్తిగత స్వలాభం, తన అనునాయుల కోసం పని చేస్తూ, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని అసమ్మతి వర్గం నాయకులు విమర్శిస్తున్నారు. ఈనేపథ్యంలో నేడు నిర్వహించనున్న సమీక్ష సమావేశంలోనైనా వైసిపిలో వర్గవిభేదాలు సర్దుమనుగుతాయా.. లేక మరింత ఆజ్యం పోస్తాయా.. అని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

నేడు వైసిపి సమీక్ష సమావేశం

నేడు పట్టణంలోని అమృత ఫంక్షన్ హాల్‌లో వైసిపి రీజినల్ కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై బత్తల హరిప్రసాద్ నివాసంలో పూల శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, లింగాల లోకేశ్వర్‌రెడ్డి తదితరులు శనివారం చర్చించారు. మరోవైపు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి సైతం పరిశీలకులు జానపద సృజనాత్మక కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం తోపాటు జడ్పిటిసిలు ఎంపిపిలు, వైసీపీశ్రేణులతో నిర్వహించారు.

600 హామీలిచ్చి అమలు చేయని చంద్రబాబు

ప్రజాశక్తి-పెనుకొండ-ధర్మవరం

రాష్ట్రంలో 600 హామీలు ఇచ్చి అమలు చేయని ఏకైక వ్యక్తిగా చంద్రబాబు నిలిచిపోయారని మంత్రి, వైసిపి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. శనివారం పెనుకొండలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే శంకరనారాయణ అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం జగన్ ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా 98.4శాతం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శంగా నిలిచారన్నారు. సమీక్ష సమావేశాలు ముగిసిన తరువాత ప్రతి నియోజకవర్గ పరిశీలకుడు ప్రతి మండలంలోని పర్యటించి కార్యకర్తల ప్రజల సమస్యలను తెలుసుకుని సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అసంతృప్తితో ఉన్న అసమ్మతి నాయకులు, కార్యకర్తలను కలుపుకుని ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవాలన్నారు. ఇకపోతే చంద్రబాబు జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా.. అన్నారు. ఇకపోతే 'రండి.. కలిసి మాట్లిడుదాం..' అంటూ అసమ్మతి నాయకులకు వేదిక నుంచి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కేసులు పెట్టించానని కొంత మంది అంటున్నారని వారందరు పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి సమక్షంలో మీ సమస్యలు చెప్పండి, తాను తప్పు చేసి ఉంటే మన్నించండి, 2024లో జగనన్నను సిఎంను చేద్దాం అంటూ పిలుపునిచ్చారు. కాగా మంత్రికి పెనుకొండ ఎజిపి ఎం.భాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి దశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, మాజీమంత్రి నర్సేగౌడ్, నియోజకవర్గ పరిశీలకులు బాబిరెడ్డి, ఎంఆర్‌సి.రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఫరూక్, వైస్‌ఛైర్మన్‌లు సునీల్, జయశంకర్‌రెడ్డి, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, నాగలూరు బాబు, తయూబ్, బోయ బాబు, గోవర్ధన్‌రెడ్డి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలు

కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, సిఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం

ధర్మవరం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

2024లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి : మంత్రి పెద్దిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ధర్మవరంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తిగా ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో తన కుమారుడు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి అధ్వర్యంలో 12 నియోజకవర్గాల్లో వైసిపి విజయం సాధించిందన్నారు. రానున్న ఎన్నికల్లో 14 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో 31లక్షల మంది ఇళ్లులేని నిరుపేదలకు ఇంటిస్థలాలను మంజూరు చేసి గృహ నిర్మాణ సౌకర్యం కల్పించిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు చెబుతున్న బూటకపు మాటలతో ప్రజలు విసిగిపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు డిపాజిట్లు కూడా దక్కవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా అధ్యక్షుడు మాలగుండ్ల శంకర్ నారాయణ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎపి కురుబ కార్పొరేషన్ అధ్యక్షుడు కోటి సూర్య ప్రకాష్ బాబు, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఏడీసీసీ ఛైర్‌పర్సన్ లిఖిత, పామిడి వీరా, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైస్ ఛైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ లింగం నిర్మల, ధర్మవరం ముదిగుబ్బ, తాడిమర్రి ఎంపిపిలు గిరిక రమాదేవి, ఆదినారాయణ యాదవ్, పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు యర్రగుంట భాగ్యలక్ష్మి, పెణుజూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పిచ్చోడి చేతిలో రాయి'లా రాష్ట్ర పరిస్థితి : పల్లె

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

వైసీపి అధికారంలోకి వచ్చాక 'పిచ్చోడి చేతిలో రాయిలా' రాష్ట్రం పరిస్థితి మారిపోయిందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని వెంకటాపురం పంచాయతీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్లలో చోటు చేసుకున్న విధ్వంసం బాధాకరమన్నారు. అంతేగాకుండా బాధితులపైనే కేసులు పెట్టడం చరిత్రలో మొట్టమొదటిసారి చూస్తున్నామన్నారు. ఇంత అన్యాయం సహించలేమని కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే విడతలవారీగా మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. అంతేగాకుండా సిఎం జగన్ అన్నిరంగాల్లో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత చాలా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యవంతులుగా చేసి రాబోయే కాలంలో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, నిజాం, డాక్టర్ జాకీర్ అహ్మద్, బడిసం రామాంజనేయులు, షాను, ఆరీఫ్‌ఖాన్, సౌదీ నాగరాజు, పీట్ల సుధాకర్, సర్పంచి శివశంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, అంజినప్ప, గంగాద్రి, చంద్రాయుడు, ఓబుల్‌రెడ్డి, కొండే ఈశ్వరయ్య, చిరంజీవి, ప్రభాకర్‌రెడ్డి, గంగాద్రినాయుడు, అంజన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, అబ్బులు, అఖిల, ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండల పరిధిలోని కొక్కంటి, డి.చెక్కవారిపల్లి గ్రామ పంచాయతీల్లో శనివారం టిడిపి నాయకులు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కన్వీనర్ తొట్లి రెడ్డిశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు నాగేంద్రప్రసాద్, మధుకర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు జరిపిటి రవి, పిజి.మల్లికార్జున, వేణురెడ్డి, రమణయ్య, వెంకట్రామిరెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జిలు శంకరనారాయణ, మధుకర్‌నాయుడు, గిరిధర్‌నాయుడు, మాధవరెడ్డి, చిన్నప్ప, దస్తగిరి, నాగభూషణ, జయరాజ్, ప్రశాంత్, శివయ్య, ధనుంజయ, శంకర్‌నారాయణస్వామి, రవి, జియావుల్లా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగుచేయిస్తున్న గ్రామస్థులు

చందాలెత్తి.. రోడ్డు బాగు చేసుకున్నారు..

ప్రజాశక్తి-చిలమత్తూరు

గ్రామానికి రోడ్డు సమస్య వేధించింది. చిన్నపాటి వర్షానికే చిత్తడి అయ్యి బురదమయంగా మారుతుంది. సమస్యను నాయకులతోపాటు అధికారులకు విన్నవించారు. ఫలితం లేకపోయింది. చేసేది లేక గ్రామస్థులందరూ చెందాలు వేసుకుని రోడ్డును బాగు చేసుకున్నారు. మండలంలోని మొరంపల్లి గ్రామస్థులు గ్రామం నుంచి కోడూరుకు వెళ్లే దారిని చందాల ద్వారా సేకరించిన మొత్తంతో జెసిబితో రోడ్డును చదును చేయించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడుతూ కోడూరుకు వెళ్లే దారిని బాగు చేయాలని సర్పంచి మురళీమోహన్‌ను అనేకమార్లు కోరామన్నారు. అయితే ఆయన పట్టించుకోలేదన్నారు. ఈ రోడ్డులో అడుగు తీసి అడుగు పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పంట కోత సమయం కావడంతో మరింత ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీంతో తామే చందాలు వేసుకుని జేసీబీ సాయంతో రోడ్డు వేయించుకుంటున్నామని గ్రామస్థులు పెద్దఆంజనేయ, పైలా నరసింహప్ప, వాటర్‌మ్యాన్ రామంజినేయులు, రాఘవేంద్ర, ఆదిమూర్తి, వెంకట్రామప్ప, బోయపెద్దన్న తెలిపారు.

బికెను కలిసిన ఈడిగ సంఘం నాయకులు

రొద్దం : టిడిపి బిసి విభాగం ఈడిగ సాధికార కమిటీ సభ్యులు శనివారం మండలంలోని ఆర్.మరవపల్లిలో ఉన్న స్వగృహంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధిని కలిశారు. ఈమేరకు ఈనెల 25న పెనుకొండలో నిర్వహించనున్న ఈడిగ సాధికార కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి రావాలని బికెను ఆహ్వానించారు. అనంతరం పార్థసారధిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈడిగ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు నీళ్ల రమణ, రాష్ట్ర సభ్యులు మనోహర్, బిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు చిన్నప్పయ్య, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి పవన్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు హరీష్, వెంకటేష్, శ్రీనివాసులు, నాయకులు చిన్నపరెడ్డి, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బత్తలపల్లి : మండలంలోని ముష్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ ఆలయానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ రూ.50 వేలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శనివారం ధర్మవరంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ముష్టూరు గ్రామ ప్రజలు, ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులకు విరాళం మొత్తాన్ని అందించారు. దీంతో అడిగిన వెంటనే ఆలయ నిర్మాణానికి తమవంతు సహాయంగా అందించిన కేతిరెడ్డి సుప్రియకు కృతజ్ఞతలు తెలిపారు.

వీడని వర్షాలు..

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా అంటేనే గుర్తుకొచ్చేది కరువు. ఇక్కడి వారు వర్షాల కోసం ఎప్పుడూ ఆకాశం వైపు ఎదురు చూస్తూ ఉండేవారు. కాని గడిచిన రెండు సంవత్సరాలుగా వర్షాలు సాధారణం కంటే ఎక్కువగానే పడుతున్నాయి. దీంతో వర్షాలు లేక నష్టపోయే రైతులు ఈ కాలంలో అధిక వర్షాలతో తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది 2021-22 సంవత్సరంలో మొత్తం 58 రోజులు వర్షాలు పడ్డాయి. అందులో నైరుతి రుతుపవనాల సమయంలో 25 రోజులు వర్షాలు జిల్లాలో పడ్డాయి. ఈశాన్య రుతుపవనాలు సాధారణంగా చాలా తక్కువగా పడేవి. ఈ సమయంలోనూ 23 రోజులు అంటే అక్టోబరు నెల తరువాత కూడా నైరుతితో సమానంగా వర్షాలు పడ్డాయి. ఈ ఏడాది 2022-23 సంవత్సరంలో చూస్తే ఈశాన్యంలో అంటే జూన్ నుంచి సెప్టెంబరు ఆఖరు వరకు 33 రోజులు వర్షాలు పడ్డాయి. ఈశాన్యంలో అక్టోబరు నుంచి ఇప్పటి వరకు 18 రోజులు అంటే 51 రోజులు వర్షాలు పడ్డాయి. సాధారణంగా ఈశాన్య రుతుపవనాలు వచ్చే సమయానికి వర్షాలు చాలా వరకు తగ్గేవి. సాధారణ వర్షపాతం అక్టోబరు తరువాత నుంచి 136.2 మిల్లీమీటర్లు మాత్రమే కాని గతేడాది ఈ కాలంలో 258 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. ఈ ఏడాది 198 మిల్లీమీటర్లు నమోదయింది. మొత్తంగా చూస్తే గతేడాది 553 మిల్లీమీటర్లు ఇప్పటి వరకు వర్షపాతం నమోదయితే, ఈ ఏడాది 647 మిల్లీమీటర్లు నమోదయింది. దాదాపు 40 శాతం పైగానే అధికంగా వర్షాలు పడ్డాయి. మారిన ఈ పరిస్థితులు రైతులకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయి. సాధారణంగా వర్షాధారం కింద వేరుశనగ పంటయే అధికంగా సాగవుతుంది. ఇటీవలి కాలంలో పత్తి, మిరప, కంది, ఆముదం పంటల సాగు పెరుగుతోంది. ఈ పంటలను ఎక్కువ భాగం జూన్, జులై నెలల్లో రైతులు సాగు చేస్తారు. ఈ పంటల నూర్పిడి అక్టోబరు ఆఖరు నుంచి నవంబరు నెలల్లో జరుగుతుంది. వర్షాలు ఈశాన్య రుతుపవనాల సమయంలో పెరగడంతో నూర్పిడి సమయంలో అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గడిచిన రెండేళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇకపోతే ఈ ఏడాది వరుసగా పడుతున్న వర్షాలతో చీడపీడలు పెరుగుతున్నాయి. వేరుశనగ దిగుబడి తగ్గింది. పత్తి, మిరప పంటలకు తెగుళ్లు అధికంగా రావడం ద్వారా నష్టపోయారు. ఇలా అధిక వర్షాలు రైతులను దెబ్బతిస్తున్నాయి. ప్రకృతిలో వస్తున్న మార్పులతో పంటల సాగు ఏ రకంగా చేపట్టాలన్న మీమాంసలోనూ రైతులు పడే పరిస్థితులు నెలకొన్నాయి. వరుసగా నష్టాలను చవిచూసిన రైతులు ఇప్పుడిప్పుడే ఇతర పంటల సాగువైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సమయంలో ప్రకృతిలో వస్తున్న మార్పులు ఆ పంటలను దెబ్బతీస్తున్నాయి. దీంతో పెట్టుబడులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. గతంలో అతివృష్టి, ఇప్పుడు అధిక వర్షాలు రెండు రకాలుగానూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడూలేని విధంగా డిసెంబరు లోనూ ఈ సంవత్సరం వర్షాలు పడ్డాయి. మాండౌస్ తుపాను కారణంగా ఈ నాలుగైదు రోజులు వరుసగా వర్షాలు పడ్డాయి. రైతులు నష్టపోయారు. వారిని ఆదుకోవాలని ఎపి రైతు సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నారు. ప్రభుత్వం వైపు నుంచి ప్రకటన రాకపోతే పోరాటాలు నిర్వహిస్తామని చెబుతున్నారు. రైతులు కూడా ప్రభుత్వం వైపు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. అధిక వర్షాలతో జరిగిన నష్టాలపై ప్రభుత్వం వైపు నుంచి అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు.

మంత్రికి ఘనస్వాగతం

కొత్తచెరువు : రాయలసీమ జిల్లాల వైసిపి కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్థానిక వైసిపి నాయకులు శనివారం ఘన స్వాగతం పలికారు. ధర్మవరంలో సమావేశాన్ని ముగించుకుని పుట్టపర్తికి వెళ్తుండగా కొత్తచెరువులోనే ధర్మవరం రోడ్డులో మార్కెట్ యార్డు వద్ద మంత్రితోపాటు ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

సచివాలయం తనిఖీ

రొద్దం : మండలంలోని పెద్దమంతూరు పంచాయతీ సచివాలయాన్ని డిపిఒ విజయ్‌కుమార్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సచివాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, విఆర్ఒ నాగరాజు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

గోరంట్ల : పట్టణంలో పెన్షనర్స్ కార్యాలయంలో పేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు రఘురాంరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల అభివృద్ధికి ఎంతోమంది సహాయ, సహకారాలు అందించారన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

కొత్తచెరువు : మండల కేంద్రంలోని గ్రంథాలయానికి మానవ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు భాస్కర్‌నాయుడు శనివారం పుస్తకాలను వితరణ చేశారు. దాదాపు ఏడు నవలల పుస్తకాలని అందజేశారు. వీటిని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 70 / 2021
I.A.No. 297 / 2020
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Petitioners / Plaintiffs
Vs
1. **Degapudi Vamsi Krishna**
2. **Patchipala Phani Kumar Reddy**
3. **Punati Srikanth Reddy**
- Respondents / Respondents / Defendants
4. **Punati Suman Reddy**
5. **Ponnamneni Dayakar Rao**
6. **Sri Sai Gokul Ananda Developers,** Rep. by its Partner **Cherukuru Khadar Valli,**
7. **Sub-Registrar,**
Bukkapatnam, Ananthapuram District.
- Proposed Parties R4 to R7 / Respondents
Notice
To,
R6. Sri Sai Gokul Ananda Developers, Rep.by its Partner **Cherukuru Khadar Valli,** S/o **Meean Saheb,** registered No.24/2020 # 3/1500, Gopuram Road, West 1st Cross Puttaparthy-515 134.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు పై I.A.No. 297 /2020 అను పిటిషన్‌లో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీస్ గా (4నుండి 7 రెస్పాండెంట్లుగా) చేర్చ మని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే30-12-2022** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం**10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపి న కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడలకేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 69 / 2021
I.A.No. 296 / 2020
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Petitioners / Plaintiffs
Vs
1. **Degapudi Vamsi Krishna**
2. **Patchipala Phani Kumar Reddy**
3. **Punati Srikanth Reddy**
- Respondents / Respondents / Defendants
4. **Punati Suman Reddy**
5. **Ponnamneni Dayakar Rao**
6. **Sri Sai Gokul Ananda Developers,** Rep. by its Partner **Cherukuru Khadar Valli,**
7. **Sub-Registrar,**
Bukkapatnam, Ananthapuram District.
- Proposed Parties R4 to R7 / Respondents
Notice
To,
R6. Sri Sai Gokul Ananda Developers, Rep.by its Partner **Cherukuru Khadar Valli,** S/o **Meean Saheb,** registered No.24/2020 # 3/1500, Gopuram Road, West 1st Cross Puttaparthy-515 134.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు పై I.A.No. 296 /2020 అను పిటిషన్‌లో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీస్ గా (4నుండి 7 రెస్పాండెంట్లుగా) చేర్చ మని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే30-12-2022** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం**10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపి న కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడలకేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 68 / 2021
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Plaintiffs
Vs
1. **Degapudi Vamsi Krishna**
2. **Patchipala Phani Kumar Reddy**
3. **Punati Srikanth Reddy**
- Respondents / Defendants
4. **Punati Suman Reddy**
5. **Ponnamneni Dayakar Rao**
6. **Sri Sai Gokul Ananda Developers,** Rep. by its Partner **Cherukuru Khadar Valli,**
7. **Sub-Registrar,**
Bukkapatnam, Ananthapuram District.
- Proposed Parties R4 to R7 / Respondents
Notice
To,
R6. Sri Sai Gokul Ananda Developers, Rep.by its Partner **Cherukuru Khadar Valli,** S/o **Meean Saheb,** registered No.24/2020 # 3/1500, Gopuram Road, West 1st Cross Puttaparthy-515 134.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు పై దావాలో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీస్‌గా(4నుండి 7 ప్రతివాదులు గా) చేర్చ మని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే30-12-2022**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం**10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపి న కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడలకేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

వేతనాలివ్వాలని వినతి

కొత్తచెరువు : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంటాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి 11 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అశ్వత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 200 మందికి జీతాలు అందలేదన్నారు. దీంతో కుటుంబాలు పోషించుకోవడం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సాంకేతిక లోపాలు ఉన్నాయని చెప్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సౌజన్య, శివ, సుదర్శన్, నరేష్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

'ఖాద్రీశుడి' క్యాలెండర్ ఆవిష్కరణ

కదిరి టౌన్ : శ్రీమద్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం శ్రీవారి క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సిద్ధారెడ్డి శనివారం స్థానిక ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీవారి కృప, కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా సిఎం జగన్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించి రాష్ట్ర ప్రజలకు మరింత కాలం సేవలందించే అవకాశం ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గోపాలకృష్ణ, ఆలయ సహాయ కమిషనర్ పట్టేం గురుప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ రామయ్యనాయుడు, కౌన్సిలర్లు మురళి, ఓం ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు మండి వేణు, అశ్వర్థనారాయణ, రవీంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్‌నాయక్, శివప్రసాద్, గంగాధర, గంగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మహేష్

బుక్కపట్నం : మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పెనుజూరి మహేష్ ఏకగ్రీవ ఎన్నికైనట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం ఎన్నికలు జరగాల్సి ఉండగా పోటీలో ఉన్న వ్యక్తులు తప్పుకోవడంతో మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు సుకుమార్ గుప్తా, సురేష్‌బాబు, శ్రీనివాసులు, మధుబాబు, రాజేంద్ర, బాబు, తదితరులు పాల్గొన్నారు.

కొండూరులో పంటకోత ప్రయోగం

లేపాక్షి : మండలంలోని కొండూరు గ్రామంలో కందిలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఇందులో భాగంగా వర్షాధారం కింద రైతు చౌడమ్మ సాగ చేసిన సర్వే నెంబర్ 243-5లో 2.50 ఎకరాల విస్తీర్ణంలో వంద మీటర్లలో పంటను కోసి దిగుబడి తీశారు. అదేవిధంగా పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిరివరం, తిరుమల దేవరపల్లి గ్రామంలో రైతు శ్రీనివాసరెడ్డి పొలంలో మొక్కజొన్న విత్తనం వేయించారు. ఈ కార్యక్రమాల్లో పర్యవేక్షణాధికారిణి శ్రీలత, ఎఇఒ పుష్పలత, విఎఎ విజయ్‌కుమార్, ఎస్‌బిఐ జనరల్ బీమా ప్రతినిధి బాలకృష్ణ, సుమియా బాను, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించండి

రామగిరి : పేదలందరికీ ఇళ్లు కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని కుంటిమద్ది గ్రామం వద్ద ఉన్న జగనన్న హౌసింగ్ లేఔట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుంటిమద్ది జగనన్న హౌసింగ్ లేఔట్‌లో మంజూరైన 41 ఇళ్లలో 38 ఇళ్లు టేకాప్, 26 ఇళ్లు గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. వెంటనే అన్ని ఇళ్లూ గ్రౌండింగ్ చేసేలా చూడాలన్నారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో చేపట్టిన నీటి సరఫరా పనులను వెంటనే పూర్తి చేయాలని, విద్యుత్ సరఫరాను కూడా అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణం ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు మానిటర్ చేసుకుని సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇఇ చంద్రమౌళిరెడ్డి, డిఇ శంకర్‌లాల్, ఎఇ విశ్వనాథ్, హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి

పెనుకొండ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు కోరారు. ఈమేరకు శనివారం పెనుకొండకు విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డితో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, జగనన్న విద్యాకానుక వంటి పథకాల ద్వారా విద్యారంగ అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమన్నారు. అదేవిధంగా విద్యారంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ప్రావిడెంట్ ఫండ్ లోనుకు ధరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులందరికీ లోను మొత్తాన్ని వెంటనే చెల్లించాలని, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ సంబంధించి నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాలని, డిఎ అరియర్స్‌కు సంబంధించిన మొత్తాలను వెంటనే చెల్లించాలని, పెండింగ్ డిఎలను ప్రకటించాలని, ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని కోరారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ పిఎఫ్ లోన్లు, డిఎ బకాయిలు, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ బిల్లుల చెల్లింపు, పెండింగ్ డిఎ విషయాలను సంబంధిత మంత్రితో మాట్లాడి వీలయినంత త్వరగా చెల్లించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

అండర్-18 ఫుట్‌బాల్ లీగ్‌లో విద్యార్థుల ప్రతిభ

కదిరి టౌన్ : ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-18 ఫుట్‌బాల్ పోటీల్లో కదిరి బ్లూమూన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ అనంతపురంలో జరిగిన ఫైనల్ లో తమ సంస్థకు చెందిన విద్యార్థులు మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు తలెఇపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

ఆర్డీటీ ఆసుపత్రి వైద్యసేవలు ఎనలేనివి..

బత్తలపల్లి : మండల కేంద్రంలోని ఆర్డీటీ ఆసుపత్రిలో వైద్యసేవలు ఎనలేనివని యల్లనూరు ఇఒఆర్‌డి విజయ శేఖర్‌నాయుడు అన్నారు. ఈమేరకు శనివారం బత్తలపల్లి ఆర్‌డిటి ఆసుపత్రిలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు రూ.50వేల నగదును కుమారుడు జస్వంత్, మిత్రులతో కలిసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బత్తలపల్లికి చెందిన తాను యల్లనూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈనెల 12న తన ఇంటో అస్వస్థతకు గురికావడంతో గమనించిన కుటుంబ సభ్యులు, మిత్రులు, వెంటనే ఆర్డీటీ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారన్నారు. దీంతో క్షేమంగా తిరిగి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. ఆర్డీటీ వైద్యుల సేవల వల్లే తాను ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు తెలిపారు. అంతకుమునుపు బత్తలపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.10 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు చమన్‌సాహెబ్, కుమ్మర సాంబశివుడు, వడ్డే రాజు, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

నిష్పక్షపాతంగా భూ కమతాల లెక్కింపు సర్వే

బత్తలపల్లి : జిల్లావ్యాప్తంగా చేపట్టిన భూకమతాల లెక్కింపు సర్వేను నిష్పక్షపాతంగా చేపట్టాలని జిల్లా గణాంక శాఖ అధికారి విజయ్‌కుమార్ సూచించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూకమతాల లెక్కింపు సర్వేపై రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే సమయంలో రైతుకు సంబంధించిన పేరు, సర్వే నెంబరు, ఆధార్, ఫోన్ నెంబర్ల తదితర వివరాలను యాప్‌లో వారంలోపు తప్పులు, పొరపాట్లు లేకుండా నమోదు చేయాలన్నారు. అనంతరం ఎఎస్ఒ డాక్టర్ లక్ష్మీ నరసింహ శర్మతో వర్షపాత వివరాలు, కంది పంటకోత ప్రయోగ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, ఎఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.